విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 09 జనవరి 2025 | 8 పేజీలు

నేడు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

విశాలాంధ్ర- తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ నేడు తిరుపతిలో జరిగే మహా ధర్నాకు విచ్చేస్తున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన పట్టణ ప్రాంతంలో ఒక సెంటు గ్రామీణ ప్రాంతాల్లో ఒకటన్నర సెంటు ఇంటి స్థలం సరిపోదని అధికారంలోకి రావడమే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తానన్న ఎన్నికల హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలలైనా పేదల ఇళ్ల స్థలాల పై

2

ఇస్రో కొత్త అధిపతిగా

వి. నారాయణన్

ఈనెల 14న బాధ్యతలు స్వీకరణ

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్గా కొనసాగుతున్న డాక్టర్ సోమనాథ్ ఈనెల 13వ తేదీ పదవీకాలం ముగియనుండడంతో నూతన ఇస్రో అధిపతిగా వి. నారాయణన్ జనవరి 14వ తేదీ బాధ్యతలు చేపట్టనున్నారు.

...వార్త మెయిన్‌లో...

నలుగురు వైకుంట ప్రాప్తి

- ఆధ్యాత్మిక నగరంలో అపశృతి
- వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీలో తోపులాట, తొక్కిసలాట
- తమిళనాడు రాష్ట్రం సేలం కు చెందిన నలుగురు మృతి
- మరి కొంతమందికి అస్వస్థత
- శ్రీనివాస వసతి సముదాయం వద్ద ఘటన
- బైరాగి పట్టెడ రామానాయుడు పాఠశాల వద్ద మరో ఘటన

...వార్త మెయిన్‌లో...

వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో

టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవు

- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సామన్య భక్తులకు పెద్దపీఠ
- టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన తేది, సమయం ప్రకారం మాత్రమే దర్శనాలకు రావాలని భక్తులకు సూచన
- టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు

వార్త 2లో

రామకృష్ణ రాక

(మొదటి పేజీ తరువాయి) కూటమి ప్రభుత్వం నోరు మెదపలేదని వాపోయారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పేదల ఇంటి కల నెరవేర్చాలని కోరుతూ తిరుపతి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద బుధవారం జరుగుతున్న సామూహిక అర్జీలతో మహా ధర్నా చేపట్టడం జరుగుతుందని ఈ ధర్నాకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంకు నిరుపేదలు తమ తమ అర్జీలను తీసుకొని స్వయంగా ఆర్డిఓకి అందించి ఇంటి స్థలాల మంజూరు కోసం జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనాలు ఉండవని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం ఉదయం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో టోకెన్ లేని భక్తులు తిరుమలకు వస్తే దర్శ నాలు చేయించడం సాధ్యం కాదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు పెద్దపీట వేసేందుకు పదిరోజుల పాటు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని చెప్పారు. జనవరి 9వ తేది తిరుపతిలోని 8 కేంద్రాల్లోని 90 కౌంటర్లలో, తిరుమ లలో ఒక కేంద్రం(తిరుమల స్థానికులకు మాత్రమే)లోని 4 కౌంటర్లలో భక్తులకు 10, 11, 12వ తేదీలకు సంబంధించి 1.20 లక్షల ఎస్‌ఎస్‌డీ టోకెన్లు జారీ చేస్తామని భక్తులు సంయమనంతో టోకెన్లు పొందాలని కోరారు. 13వ తేది నుండి 19వ తేది వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ చేస్తామని వెల్లడించారు. పది రోజుల పాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంటాయి కాబట్టి భక్తులెవ్వరూ అధైర్యపడకుండా టోకెన్లు పొందాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మాస్కులు ధరించి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు.జనవరి 10వ తేది ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని, ఆ దర్శనాలు పూర్తికాగానే 8 గంటలకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో ఊరేగుతారని, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు మలయప్పస్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారి తెలిపారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.పదిరోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు చెప్పారు. తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతిస్తామన్నారు. పదిరోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్ లైన్ బుకింగ్ రద్దు చేసి సీఆర్వో వద్ద సామాన్య భక్తులకు వసతి గదులు కేటాయిస్తామన్నారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.వీఐపీలకు జారీ చేసిన టికెట్లపై ముద్రించిన పార్కింగ్ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల తిరుపతి ఎస్ ఎస్ డి కౌంటర్లలో అదనంగా 50 కెమెరాలతో భద్రతా పర్యవేక్షించనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా మంచినీరు, అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తామని చెప్పారు.విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టి మైసూర్ దసరా ఉత్సవాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్యూలైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. టీటీడీ సమాచార కేంద్రాలు, ఎస్వీబీసీ చానళ్లు, ఎస్వీబీసీ రేడియో, ఆల్ ఇండియా రేడియో, టీటీడీ వెబ్ సైట్స్, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా భక్తులకు అవసరమైన సమాచారాన్ని విస్తృత ప్రచారం చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా తిరుపతిలోను, తిరుమలలోను అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాశ్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవోలు లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 149 అర్జీలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ప్రజల వద్దకు పాలనా సందర్భంగా రెవిన్యూ సదస్సులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి బుధవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా బుధవారం 24 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు భుసమస్యలు పరిష్కరించుకోనుటకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు.

అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే భక్తులు మృతి

చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఇవ్వాలి

- అలాగే టిటిడిలో ఉద్యోగం కల్పించాలి

తొక్కిసలాటలో దెబ్బలు తగిలిన భక్తులకు సరైన వైద్యం టీటీడీ కల్పించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర –తిరుపతి : అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్లే భక్తులు మృతి చెందారని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఒక ప్రకటనలో తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతి నగరంలో ఎనిమిది కేంద్రాలలో 90 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటలకు 1,20 టోకెన్లు జారీ చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన 3000 మంది వరకు టోకెన్లు తీసుకోవడానికి వచ్చిన భక్తులను పద్మావతి పార్కు నందు ఉదయం 10 గంటలనుండి కూర్చొని పెట్టి రాత్రి ఎనిమిది గంటలకు ఒకేసారి గేటు తెరవడం వలన అందరూ ఒకేసారి రావడంతో దుష్ట ఘటన జరిగింది. పోలీసులందరూ బయట ఉండి పార్కు లోపల సరైన బందోబస్తు లేకపోవడం వలన ఈ ఘటన జరిగిందని పూర్తిగా టిటిడి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు టిటిడి వసతులు కల్పించిన పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.భక్తులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడంలో టీటీడీ దేవస్థానం వారు, సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఎవరైతే భక్తులు చనిపోయారు వారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు.

పోలీసుల నిర్లక్ష్య వైఖరి వల్లే భక్తులు మృతి

– సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్

వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన టోకెన్లు తీసుకోవడానికి వచ్చిన భక్తులను పద్మావతి పార్కు నందు ఉదయం 10 గంటలనుండి కూర్చొని పెట్టి రాత్రిఎనిమిది గంటలకు ఒకేసారి గేటు తెరవడం వలన అందరూ ఒకేసారి రావడంతో దుష్ట ఘటన జరిగింది. పోలీసులందరూ బయట ఉండి పార్కు లోపల సరైన బందోబస్తు లేకపోవడం వలన ఈ ఘటన జరిగిందని పూర్తిగా టిటిడి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు టిటిడి వసతులు కల్పించిన పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.

విద్యార్థులకు వాద్వాని ఫౌండేషన్ శిక్షణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీలో గత మూడు రోజుల నుండి ఫౌండేషన్ బోధన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా స్వాతి పుత్రాన్ పాల్గొన్నారు.విద్యార్థులకు ఇంటర్వ్యూ స్కిల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల సిబ్బంది ధనుంజయ మాట్లాడుతూ ఆధునిక బోధనా పద్ధతులను ఆశంకర విద్యార్థులకు పరిచయం చేసే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఇటువంటి శిక్షణా తరగతులు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించు కోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వాద్వని సభ్యులు వినయ్, ఆదిశంకర కళాశాల సిబ్బంది రాజయ్య, వేణుమాధవ్, ఏవో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

భూసర్వే చేసి పాఠశాల సరిహద్దులు చూపండి

రెవెన్యూ సదస్సులో చెన్నేరి పాఠశాల హెచ్‌ఎం లీలావతి

విశాలాంధ్ర-సత్యవేడు: భూసర్వే చేసి పాఠశాల సరిహద్దులు చూపాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చెన్నేరి ప్రాథమిక పాఠశాల ప్రధానఉపాధ్యాయురాలు లీలావతి అధికారులకు విన్నవించారు.బుధవారం స్థానిక తహసిల్దార్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గ్రామసర్పంచ్ రవిరెడ్డి అధ్యక్షతన చెన్నేరి, దాసుకుప్పం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి లోకేష్ రెడ్డి, మునిరాజ,శేఖర్, వాసు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పలు సమస్యలపై అధికారుల బృందం ప్రజల నుంచి వినతులు స్వీకరించింది. సర్వే నెంబరు 159/ బిలోని స్థలాన్ని సర్వే చేసి పాఠశాల సరిహద్దులు గుర్తించాలని సంబంధిత పాఠశాల హెచ్‌ఎం లీలావతి వినతి సమర్పించారు. హద్దులు నిర్ణయించ కపోవడంతో పాఠశాలకు మంజూరైన ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టలేకపోయామన్నారు. అలాగే సర్వే నెంబరు 87 లో 50 సెంట్లు చొప్పున గతంలో సాగు భూమి పట్టాలు తీసుకున్న ఎస్సీ, ఎస్టీలలో కొందరు చనిపోవడం,మరికొందరు ఇక్కడ నివాసం లేకుండా వేరే ప్రాంతానికి తరలిపోయినట్టు చెన్నేరి గ్రామస్తుడు నాగరాజు అధికారుల బృందానికి విన్నవించారు. వాటిని రద్దుచేసి అర్హులైన ఎస్సీ ఎస్టీలకు పట్టాలు ఇవ్వాలన్నారు.పొలాలు వద్దకు వెళ్లడానికి దారి సౌకర్యం కల్పించాలని రైతు కృష్ణంరాజు విన్నవించారు. సర్వే నెంబరు 50/5, 2,3లో 0-64 సెంట్లు భూమికి సంబంధించి ఆన్లైన్లో నమోదు చేయాలని మహిళా రైతు శంకరమ్మ వినతి ఇచ్చారు. తమకు పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని మరో రైతు నంబూరు కళ విన్నవించారు. చెన్నేరి ప్రాథమిక పాఠశాల మెయిన్ రోడ్లో వేగ నిరోధకాలు ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలయ్య వినతి సమర్పించారు. తమకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని మహిళా సంకరమ్మ విన్నవించారు. దాసుకుప్పంలో దళితవాడ, అరుంధతి వాడ, దాసుకుప్పం, గిరిజనవాడకు సంబంధించిన స్మశానాలను సమగ్రంగా భూసర్వే,సబ్ డివిజన్ చేసి రికార్డులో నమోదు చేయాలని గ్రామస్తులు లోకయ్య రెడ్డి అధికారులకు వినతి సమర్పించారు. కాగా గత నెల 7వ తేదీన ప్రారంభమైన రెవెన్యూ సదస్సు బుధవారంతో ముగిసింది.దాదాపు ఒక నెలపాటు అన్ని గ్రామాల్లో అధికారుల బృందం రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సంబంధిత,ఇతర సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి వేణుగోపాల్, మండల సర్వేయర్ చంద్రశేఖర్, వీఆర్వో శేఖర్, సచివాలయ సర్వేయర్ రజిని,డిజిటల్ అసిస్టెంట్ శ్రీధర్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ కార్మికులకు మున్సిపాలిటీ పరిధిలో వర్కర్స్ కాలనీ ఏర్పాటుచేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు , నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు, నగరి: సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నగిరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యదర్శి వేలన్, మురళి అధ్యక్షతన నగరి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర అర్హులైన పేదలకు మున్సిపల్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదం డయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పేదల సొంతింటి కల నెరవేరలేకపోతున్నది. మున్సిపాలిటీ లో పనిచేయు మున్సిపల్ కార్మి కులకు ఇంటి స్థలాలు కేటాయించి పక్కా గృహ నిర్మాణాన్ని నిర్మించి ఇవ్వాలని నగిరి పట్టణంలో ఉన్న పేదలకి కార్మికులకు కూడా ఇంటి స్థలాలు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కార్పొరేషన్లలో పనిచేసేటువంటి కార్మికులకు కాలనీ ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగింది మన నగిరి మున్సిపాలిటీ పరిధిలో అనేక సందర్భాల్లో అధికారులకు దృష్టికి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వారికి న్యాయం జరగలేదు. కావున కొత్తగా నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇంటి స్థలాలు ఇసామని హామీ ఇవ్వడం జరిగింది. గతంలో జగనన్న కాలనీలో కూడా కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయి ంచాలని వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేస్తే అత్యవసర పరిస్థితుల్లో పనులు చేసే దానికి కూడా రావడానికి ఇబ్బంది లేక ఉంటుంది. కావు న అధికార యంత్రాంగం ఆ విధంగా వర్కర్స్ కాలనీ ఏర్పాటు చేయా లని కోరారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నగిరి శాసనసభ్యులు న్యాయం చేయాలని కోరారు. అనంతరం నగిరి తాసిల్దార్ రవికుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి స్థలాల కోసం జీవో విడుదల చేస్తే దాని ప్రకారం అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారువినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు నగిరి నియోజకవర్గం కార్యదర్శి కోదండయ్య, సిపిఐ పార్టీ కార్యదర్శు వేలన్, నాయకులు మురళి భాష విజయ్ కుమార్ రాజేంద్ర ఏఐటీయూసీ నాయకులు రాజేంద్ర, ఉషారాణి నగోమి ఆటో నాయకులు ప్రకాష్ ఏసు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సెల్వి రాజేష్ సుబ్రహ్మణ్యం నాగరాజు దీప సతీష్ చినరాజ్ జానకి రామన్ విమల సుజాత నగిరి మున్సిపల్ వర్కర్స్ ఏరియా హాస్పిటల్ గ్రీన్ అంబాసిడర్ ఆటో కార్మికులు పట్టణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట టిడిపి మైనార్టీ నాయకులు ధర్నా!

విశాలాంధ్ర-పుంగనూరు: మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ టిడిపి మైనార్టీ నాయకులు ఫైవ్‌మాన్ కమిటీ మెంబర్ సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వైసిపి ఏజెంట్‌గా పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కమిటీ మెంబర్‌గా ఉండడంతో ప్రజలు వారి వారి సమస్యలు పట్ల మా వద్దకు రావడం జరుగుతున్నదన్నారు. ఆ సమస్యల పరి ష్కారం కోసం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డిని కలవగా ఆయన ఇష్టాను సారంగా మాపై కేకలు వేస్తూ దుర్భాషలాడుతూ నువ్వు ఎవరు నాకు చెప్పడానికి అంటూ మాట్లాడటం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అధికారి ప్రజల సమస్యలపై ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసం అనిఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా గతంలో మాతో మాట్లాడటంతో మేము జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి నందుకు బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయం కు వెళ్లిన నాపై ఇష్టాను సారంగా మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని వైసీపీ ఏజెంట్‌గా పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచం ద్రారెడ్డి సిఫారసు లేఖలను సైతం లెక్కచేయకుండా వాటిని చెత్తబుట్టలో వేసుకోమని అంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సద్దాం హుస్సేన్ పర్వీజ్ అబ్బాస్ అస్లాం అన్ను అబ్దుల్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్న మెంట్

- విజేతలకు బహుమతులు అందచేత

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్.కే.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజీయట్ గూడూరు జోన్ మెన్ క్రికెట్ టోర్నమెంట్ 7వ తేదీ ప్రారంభమై, 8వ తేదీన ముగిసింది. ఎస్.కె.ఆర్ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అయిన డాక్టర్ పి. నారాయణరాజు ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగిన టోర్నమెంట్ విజేతల వివరాలు ప్రకటించడం జరిగింది. ఎస్. కే. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గూడూరు తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విజేతగా నిలవగా, ఎస్.వి.ఎస్.ఎస్.సి. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ సూళ్లూరుపేట రన్నర్‌గా నిలిచింది. మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్వీఆర్ట్స్ కాలేజీపై ఎస్. కే. ఆర్. డిగ్రీ కాలేజ్ విద్యార్థులు గెలుపొంది ఫైనల్‌కి చేరుకున్నారు. తర్వాత బ్యాటింగ్ ఎంచుకున్న సూళ్లూరుపేట డిగ్రీ కళాశాల, వైష్ణవి వెంకటగిరి కళాశాల పై గెలుపొంది ఫైనల్ కి చేరుకుంది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన యూరప్ లోని టి.సి.ఎస్.హెడ్ అయిన సప్తగిరి చేపల పల్లి విజేతలను అభినందించారు. అదేవిధం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.నారాయణ రాజు, సూళ్లూరుపేట డిగ్రీ కళాశాల పి.డి. అమ్మాజీ, యూనివర్సిటీ అబ్జర్వర్ ఎం. రవీంద్ర బాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అందరూ విజేతలను అభినందిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శివప్రసాద్ మాట్లాడుతూ ఎస్. కే.ఆర్. డిగ్రీ కళాశాల విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల పోటీల్లో కూడా విజేతలుగా నిలవడం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి. నారాయణ రాజు ని అభినందించారు.

ముమ్మాయపాలెంలో రెవెన్యూ సదస్సు



విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని ముమ్మాయపాలెం గ్రామంలో బుధవారం తాహసి ల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ సదస్సు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు రావుల భాస్కర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కా రానికి చక్కటి అవకాశం ఈ రెవెన్యూ సదస్సు అని ఆయన తెలియజేశారు. అదేవి ధంగా మాచవరం గ్రామపంచాయతీ రెవెన్యూ సదస్సులో కిరణ్ నాయుడు మరియు రైతులు, టిడిపి కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు బీమా.. రైతులకు ధీమా

- ఏడిఏ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో వ్యవసాయం కొనసాగిస్తున్న రైతులు ధీమాగా జీవించాలంటే పంటలకు బీమా చేసుకోవాలని శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి ఏడిఏ రమేష్ రెడ్డి రైతులకు తెలిపారు. మండలంలో కాటూరు, తిమ్మభూపాలపురం గ్రామాలలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారి భారతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ డి ఏ రమేష్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం కేవలం వృత్తి మాత్రమే కాదు లక్షలాది మంది ప్రాణాలను పోషిస్తున్నది వ్యవసాయం మాత్రమే,ముఖ్యంగా వ్యవసాయ శ్రామికశక్తిలో మెజారిటీ గా ఉన్న, చిన్న, సన్నకారు రైతులకు ఇది ఒక జీవన విధానం. అయినప్పటికీ, వారి జీవనోపాధికి దెబ్బతీసే విధంగా అనూహ్య వాతావరణం, చీడపీడల దాడులు, హెచ్చుతగ్గుల మార్కెట్ ధరలు మరియు రకరకాలుగా ఊహించలేని సవాళ్లతో నిరంతరం ముప్పు ఏర్పడుతుంది. ఈ అస్థిర వాతావరణంలో, చిన్న రైతులను రక్షించడానికి మరియు వారి ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి పంటల బీమా తప్పనిసరి అవుతుందన్నారు. శీతోష్ణస్థితి మార్పు వాతావరణ నమూనాలను అస్థిరంగా చేసింది, తరచుగా కరువులు, వరదలు మరియు తుఫానులు పంటలను దెబ్బతీస్తాయి. వాటిని అధిగమించాలంటే కచ్చితంగా బీమా చేసుకోవాలన్నారు, చిగుళ్ళు వ్యాప్తితో పంట వ్యాధులపై ప్రభావం చూపడం వలన పొలాలు నాశనం చేస్తాయి ఇది రైతుకు ఘననీయమైన ఆర్థిక నష్టాలకు దారితీస్తుంది అన్నారు. రైతులు బీమా చేసుకోకుంటే వారికొరకు పంటలకు బీమా గడువును ప్రభుత్వం జనవరి 15 వరకు పొడిగించిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు ఎకరాకు 630 రూ మీసేవలో కట్టాలన్నారు. పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు తెగుళ్లను ఎదుర్కొనుటకు రైతులకు సూచనలు సలహాలు అందించారు. ఏవైనా సమస్యలు ఉన్న యెడల అధికారులు దృష్టికి తీసుకొచ్చి సలహాలతో పరిష్కారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది. ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల అభిప్రాయాల సేకరణకు శ్రీకారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో అధికారులు నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తులకు జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దర్శనం ఎలా జరిగిందో తెలుసుకోవడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. ముక్కంటి ఆలయ మహాద్వారం సమీపంలో గల ధ్వజస్తంభం వద్ద ఒక ఉద్యోగిని ఏర్పాటు చేశారు. సామాన్యుల భక్తుల అభిప్రాయాలను సేకరించి కంప్యూటరులో నిక్షిప్తం చేయడం ఈయన విధి. దర్శనం సంతృప్తికరంగా జరిగిందా...? ఆలయంలో వసతులు ఎలా ఉన్నాయి..? భక్తుల పట్ల ఆలయ ఉద్యోగుల ప్రవర్తన ఎలా తదితర విషయాలను భక్తులను అడిగి తెలుసుకుని... వారు చెప్పిన విషయాలను కంప్యూటరులో నిక్షిప్తం చేసి... ఆలయ కార్యనిర్వహణాధికారికి అందచేయడం ఈయన విధి. ముక్కంటి ఆలయంలో జరిగే లోపాలను సరిదిద్దుకుని... సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ నూతన విధానానికి శ్రీకారం చుట్టినట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. ఈ విధానం ఎంతవరకు సత్ఫలితాలు ఇస్తుందో వేచి చూడాలి.

నేడు సత్యవేడులో గిరిజన్ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ పర్యటన

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో పలు గిరిజన కాలనీలో రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ గురువారం పర్య టించనున్నారు. ఇందులో భాగంగా మండలంలోని దాసుకుప్పం, సత్య వేడు, కొత్తమారికుప్పం, రాజగోపాలపురం గ్రామాల్లోని గిరిజన కాలనీలో వడిత్య శంకర్ నాయక్ పర్యటిస్తారని ఈ సందర్భంగా ఎంపీడీ వో చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన కాలనీలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం మధ్యాహ్నం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో గిరిజనుల స్థితిగతులు, వారికి అమలవుతున్న పథ కాలు తదితర అంశాలపై మండలస్థాయి అధికారులతో శంకర్ నాయక్ సమీక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ చెప్పారు.

జానపద నృత్యంలో కమ్మపల్లి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ అంత ఇంట్లో బుధవారం జిల్లా స్థాయి రంగోత్సవం పోటీ లలో జానపద నృత్యంలో ప్రథమ స్థానం ప్రతిభ చూపిన రామచంద్రపురం మండలం కమ్మపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శేఖర్ అభినందించారు. అదేవిధంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా షకీల్ అలీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సయ్యద్ షకీల్ అలీ ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు. పాత అధ్యక్షుడి పదవి కాలం ముగియటంతో నూతన అధ్యక్షుడిగా సయ్యద్ షకిల్ అలీ, ఉపాధ్యక్షులుగా యస్. హరీష్ బాషను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్లు హబీబ్ భాషా, మురళి నాయుడు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆచార్య భరద్వాజ సేవా సంస్థ, సూళ్లూరుపేట వారి ఆధ్వర్యంలో సాయినగర్ పాఠశాల నందు ప్రతి సంవత్సరం దీపావళి మరియు సంక్రాంతికి నూతన వస్త్రాలు, స్వీట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఆ నేపథ్యంలో బుధవారం సాయినగర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పురస్కరించుకుని ముందుగా సరస్వతీ దేవికి పూజను నిర్వహించి, విద్యార్థుల తల్లులకు ముగ్గులపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. చివరిగా భోగి మంటలను విద్యార్థులు చాలా ఉత్సాహంగా వెలిగించారు. పాఠశాలలోని 45 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలు, స్వీట్స్, శీనయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శీనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కృష్ణ, ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముక్కరవాణి పల్లెలో వీధి దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఎంపీడీవో టి చంద్రమౌళి ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ గుణవతి లోకనాథ నాయుడు ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో భోగి సంక్రాంతి సందర్భంగా వీధి దీపాలు ఏర్పాటు చేయడంపై పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్వేటినగరం పంచాయతీ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఈఓఆర్డి నాగరత్నమ్మ ఆధ్వర్యంలో పరిసరాలు శుభ్రంగా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బృందావనం, అదేవిధంగా కొన్ని వీధులను అంబాసిడర్ల సహాయంతో పరిశుభ్రం చేయడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనుంజయ వర్మ, జయరాం, హరికుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తామన్న

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర-తిరుపతి: గూడూరు న్యూస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయల రుణం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. బుధవారం చిల్లకూరు కార్యాలయం వద్ద సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంయుక్త గా నిర్వహించిన ఇళ్ల స్థలాల సామూహిక అర్జీ సమర్పణ ధర్నాను నిర్వహించారు ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరారు వ్యవసాయ రంగం చేస్తున్న రైతాంగానికి సాగు భూములు ఇస్తామన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ మాదిరిగా పాలన చేస్తున్నాడే తప్ప ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందాడని తీవ్రంగా విమర్శించారు రైతు భరోసా ఈకపోవడం మహిళలకు బస్సు సౌకర్యం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం కిడ్కో ఇళ్ల బాధితులకు ఇల్లన్న కేటాయించకపోవడం లాంటి అనేక ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని సూచించారు . గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలి పనులు చేసుకుని ఇళ్లల్లో ఇద్దరూ ముగ్గురు బిడ్డలు ఉన్న వారికి పెళ్లిళ్లు అయితే వారి నివాసానికి తీవ్ర అంతరాయం కలుగుతున్నదని అందుకోసం తప్పకుండా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని దళిత గిరిజన పేదలకు ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేసి ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తక్షణమే ఉపాధి హామీ కూలీలకు కూడా పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలని ఉధృతం చేస్తామని హెచ్చరించారు అలాగే నెలబల్లి రెట్టపల్లి గ్రామములో ఉన్నటువంటి ఏళ్ల తరబడి వ్యవసాయం చేసుకుంటున్నటువంటి భూమిని రెవెన్యూ అధికారులు పరిష్కారం చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని కొంతమంది భూకబ్జాదారులు ఆ భూమిని పేదల దగ్గర నుండి కొట్టేయాలని ప్రయత్నం చేస్తూ ఉన్నారని దీనితో గ్రామస్తులు ఆవేదన చెందారు ఈ భూమి సమస్య పరిష్కారం చేయకపోతే పండగ అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద టెంటు వేసి రిలే నిరాహార దీక్షకు పూనుకుంటామని హెచ్చరిక తెలియజేశారు ఈ ధర్నా అనంతరం చిల్లకూరు రెవెన్యూ తాసిల్దార్ అధికారి కి ఇళ్ల స్థలాల లబ్దిదారులు సామూహికంగా అర్జీలను సమర్పించారు ఎంఆర్ఓ స్పందిస్తూ అర్జీలను పరిశీలించి బాధలు బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఈ ధర్నాని విరిమిచ్చారు ఈ ధర్నాలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్ గూడూరు పట్టణ కాలేశా గుండాల ఇన్ షాప్ నాయకులు జమాల్ రమేష్ చెన్నూరు రఘురామయ్య కన్నా తులసి సుబ్బమ్మ కలిసేటి వెంకటయ్య వడ్డేపల్లి అంకయ్య ఈతముక్కల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు లేని సమాజమే మనందరి ధ్యేయం

- ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహాలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ కోరారు. ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ లెవెల్ మల్టీస్టేక్ హోల్డర్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పేడు లోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.నారాయణ మాట్లాడుతూ బాల్య వివాహాలను అడ్డుకునేందుకు అన్ని డిపార్ట్మెంట్ల వారు సమిష్టిగా కృషి చేయాలన్నారు. 2024 జనవరి నుంచి నవంబర్ వరకు ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ ఏరియాలో 67 బాల్య వివాహాలను అడ్డుకోవడం జరిగిందని చెప్పారు. 149 మంది బడిబయట పిల్లలను బడిలో చేర్పించారు. అలాగే. 49 మంది బాల కార్మికులను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్ల నుంచి మరింత సహకారం లభిస్తే ఇంకా మంచి ఫలితాలను సాధించవచ్చునని ఈ సందర్భంగా కె.నారాయణ తెలియజేశారు. సిడిపిఓ కృష్ణ మంజరి మాట్లాడుతూ కిషోరి వికాసం గురించి అంగన్వాడీ కార్యకర్తలకు, ఎంఎస్కే లకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మంజూష, ఏర్పేడు మండల కోఆర్డినేటర్లు శిరీష, సుభాష్ చంద్రయ్య, సిబ్బంది వెంకటేష్, మురగయ్య, సుమలత, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

డైట్ మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసిన ప్రిన్సిపాల్



విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రం డైట్లో మోడల్ యూపీ పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజనమును డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శేఖర్ తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ తిని రుచి చూశారు. అనంతరం విద్యార్థుల్ని వెజిటేబుల్ రైస్, గుడ్లు ఎలా ఉన్నాయని అడిగారు. దీంతో విద్యార్థులందరూ చాలా బాగుందని చెప్పడంతో భోజనం భేష్ గా ఉందన్నారు. యుపి పాఠశాల ఉపాధ్యాయులు జయరాజ్, నాగరాజు, ముని లక్ష్మి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యమ వుతుందని ఆర్కే ఎస్సార్ ప్రభుత్వ జూనియర్ కళాల ప్రిన్సిపాల్ స్వరూప అన్నారు. బుధవారం కళాశాలలో విద్యార్థుల తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను సెల్ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల చదవుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులు దురఅలవాట్ల దూరంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని సూచించారు. అనంతరం అధ్యాప కులు డాక్టర్ కమలాకర్రెడ్డి మాట్లాడుతూ విద్యలో వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుని ప్రత్యేక బోధనలు అందిస్తున్నామని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజేష్, కుమార్, కృష్ణకిశోర్, మాధవనాయుడు, లక్ష్మి, రాజేష్ సురేష్. విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

జిల్లాలో కరవు కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో గుడిపాల యాదగిరి మండలంలో బుధవారం కేంద్ర కరవు బృందం పర్యటించింది. జిల్లా వ్యవసాయ అధికారి జె.మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కేంద్ర జిల్లాలో యాదమరి కోనాపల్లిలో, గుడిపాల మండలం రామాపురం ప్రాంతాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా నేటి వసతి, పంటల స్థితి, మార్కెటింగ్ తదితర అంశాలపై రైతులతో సమావేశమై చర్చించింది. పంటలను స్వయంగా సందర్భంగా కేంద్ర బృందం పంటల విషయంగా నివేదికలను ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, సిపిఓ మండల అధికారులు రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి పాలనలో గ్రామ గ్రామాన సీసీ రోడ్ల నిర్మాణాలు

-రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్యలి

విశాలాంధ్ర-పుత్తూరు: ఎన్డీయే కూటమి కొలువైన 6 నెలల్లో నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ సూచనల మేరకు పుత్తూరు రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్యలి పేర్కొన్నారు. పుత్తూరు మండలం కేబీఆర్ పురం గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుంచి ?5.20లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా ఆయా నివాసులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా కేబీఆర్ పురం గ్రామపంచాయతీలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు వేయడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ టీడీపీ ప్రధానకార్యదర్శి వేపగుంట అరవ బాలాజీ, తెలుగుదేశం నాయకులు వెంకటరమణ, మునిక్రిష్ణ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల అధినేత నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల అధినేత నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను విద్యానగర్ లోనిలి ఎన్.బి.కె.ఆర్ విద్యా సంస్థల్లో బుధవారం జరుపుకున్నారు. ఈ వేడుకలు ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యాపక సిబ్బంది లిఅధ్యాపకేతర సిబ్బందిలిఅధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సాయిబాబా వారి కృప కరుణాకటాక్షాలతో వారి చల్లని దీవెనలతో, మరెన్నో జన్మదిన వేడుకలు, ఉన్నత పదవులను అధిరోహించాలని, మనసారా కోరుకుంటున్నామని చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన పోలంరెడ్డి శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-పెళ్లకూరు: వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసు నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి పోలం రెడ్డి శేఖర్ రెడ్డి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని వైఎస్ఆర్సిపి ప్రతిష్టాత్మకంగా ఉందని రాబోయే ఎలక్షన్లలో పార్టీ జెండా ఘనంగా ఎగురుతుందని శేఖర్ రెడ్డి తెలియజేశారు. టిడిపి చెప్పిన హామీలను ఒకటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదని ప్రజల్లో వ్యతిరేకత ఉందని ప్రజలను తప్పుదావ పట్టిస్తూ వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి ఇబ్బంది గురి చేస్తున్న కార్యకర్తలలో ఎటువంటి ఇబ్బందిలేకుండా జండా పట్టుకొని నిలబడుతున్నారని పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. జడ్పిటిసి ప్రిస్కిలా మాట్లాడుతూ ప్రజల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే ముఖ్యమంత్రి ఉన్నాడంటే అది వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆమె తెలియజేశారు. ప్రజల హృదయాలను తెలుసుకొని వారికి చేయాల్సిన పథకాలన్నీ నవరత్నాల ద్వారా చేసి నిరూపించుకున్న వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అది వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఒబ్బు .వెంకటరత్నం, దయ కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో ఎస్వీఆర్ అంత్యక్రియలు

విశాలాంధ్ర-చిల్లకూరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పెద్దాయన సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి అంత్యక్రియలు బుధవారం, ఆయన స్వగ్రామం రామారెడ్డిపాళెం లో మండలనాయకులు, కార్యకర్తలు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అశ్రునయనాలతో కడసారి వీడ్కోలు పలికారు. అజాతశత్రువుగా, అందరివాడుగా ఎస్వీఆర్ తన శైలిలో రాజకీయాలు చేసి తనదైన ముద్ర వేసి తన నిష్క్రమణతో తెలుగుదేశం పార్టీకి తీరని లోటును మిగిల్చి తిరిగి రాని లోకాలకు పయనమయ్యారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీలకు అతీతంగా అంత్యక్రియలలో అందరూ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

సిపిఐ పట్టణ కార్యదర్శి డి.మహేష్ బాబు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.చంద్రబాబు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, అలాగే పెండింగులో ఉన్న క్లెయిములను వెంటనే విడుదల చేయాలని, దేశ వ్యాప్తంగా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి డి.మహేష్ బాబు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.చంద్రబాబు బుధవారం ఉదయం 11 గంటలకు పుత్తూరు ఏఎల్ఓ ఆఫీస్‌లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2018లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ పథకాలు అమలులో ఉన్నాయన్నారు. జగన్ అధికారంలోకి రాగానే నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశారన్నారు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించారన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఆకలి దావులకు, అప్పులకు కారుకులయ్యారు. సంక్షేమ బోర్డుపై కన్ను పడి బోర్డులోని నిధులను విడతల వారీగా రూ.16 వందల కోట్లు తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడుకున్నారన్నారు. బోర్డులోని సభ్యులకు క్లెయిమ్లు చెల్లించ కుండా కార్మికులను.తిప్పలు పెడుతున్నారన్నారు. ఇప్పటివరకు 40 వేల వరకు క్లెయిములు పెండింగులో ఉన్నా ఇంత వరకు ఏ ఒక్కరికీ నయాపైసా చెల్లించ లేదన్నారు. భవననిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు పనిలో ఉండగా కింద పడి దెబ్బలు తగలడమో లేక మృతి చెందినా, ఆసుపత్రి పాలైనా కూడా పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం స్పందించి. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. భవననిర్మాణ లేనపక్షంలో అన్ని కార్మిక సంఘాలు కలుపుకొని ప్రభుత్వ కార్యాలయంలో ముట్టడిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దేసయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై దాడిచేసి నగలు దోచిన మహిళ అరెస్టు

విశాలాంధ్ర-పుత్తూరు: మండల కేంద్రమైన నారాయణ వనంలో ఓ వృద్ధురాలి పై దాడి చేసి 16 సవర్ల బంగారు నగలు దోచుకెళ్లిన సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. ఎస్సై రాజశేఖర్ కథనం మేరకు నవసంధు వీధిలో ఓ సూరమ్మ (89) ఒంటరిగా నివసిస్తోంది. దిగువగాండ్ల వీధిలో నివాసం ఉండే వల్ల (45) ఈనెల 1వ తేదీన సూరమ్మ ఇంటికి వెళ్లి ఆమెపై దాడి దాడి చేయగా ఆమె రక్త గాయాలతో స్పృహ తప్పి పడిపోయింది సూరమ్మ మృతి చెందిందని భావించిన వల్లి అమ్మ ఇంటిలోని 16 సవరాల బంగారు నగలను దొంగిలించుకొని వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న సూరమ్మ బంధువులు ఆమెని పుత్తూరు ఆసుపత్రిలో చేర్పించారు సూరమ్మ చెల్లి కొడుకు అయ్యప్పన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నారాయణవనం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. పుత్తూరు డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో పుత్తూరు అర్బన్ సీఐ సురేంద్ర నాయుడు నారాయణవనం ఇంచార్జ్ ఎస్ఐ వెంకటేష్ క్రైమ్ సిబ్బంది రంగంలోకి దిగి ఒక్క రోజులోనే కేసును చేదించారు. ఈ నెల ఏడవ తేదీ సాయంత్రం కైలాసకోన వద్ద అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి 16 సవరాల నగలను రికవరీ చేసి రిమాండ్ కు తరలించారు. నగల విలువ సుమారు 7 లక్షలు రూపాయలు ఉంటుందని డిఎస్పి రవికుమార్ తెలియజేశారు. పోలీస్ శాఖ బృందం ఏఎస్ఐ జయరాం నాయక్ ఆశీర్వాదం భాస్కర్ దాము మోహన్ ఈ కేసులో దర్యాప్తు చేసిన వారికి జిల్లా ఎస్పీ రివార్డ్ అందిస్తారని తెలిపారు.

దైవ సేవకులు సదస్సు

సేవకులకు ఉచితంగా వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: క్రిస్మస్ మరియు నూతన సంవత్సరంలను పురస్కరించుకొని, దైవ సేవకులు సదస్సును బుధవారం నీర్పాకోట గ్రామంలోని ఎస్టి కాలనీలో బెతస్తా ప్రార్థన మందిరం లో తొట్టంబేటి జాన్ పీటర్ నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 60 మంది పురుషుల దైవ సేవకులకు, 60 మంది దైవ సేవకులాంధ్రలకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు ప్రాంతానికి చెందిన దైవ సేవకులు, రెవరెండర్. సి.ఇ జోసెఫ్ దేవుని వాక్యాన్ని అందించారు. యేసుక్రీస్తు లోక రక్షకుడని, సకల మానవాళి పాపవిమోచనకై ప్రాణం ఇవ్వడానికే తన్నుతాను తగ్గించుకొని లోకానికి వచ్చాడని, దేవుని యొక్క మందసం కలిగి ఉన్న క్రైస్తవుడు వర్ధిల్లుతాడని వివరించారు. దైవ సేవకుల సహవాసం ఐక్యంగా కొనసాగాలని వెల్లడించారు. క్రిస్మస్ వేడుకల అనంతరం దైవ సేవకులు సహవాసంతో సహాయం చేయాలన్న ఉద్దేశం కలిగి. సుమారు 200 మందికి రుచికరమైన భోజనం అందించారు. వివిధ ప్రాంతాల్లో దేవుని సేవ చేస్తున్న సేవకులు వారి భార్యలు ఈ సదస్సుకు హాజరై దేవుని పరిచర్యలో భాగస్వాములయ్యారు. ఈ సదస్సు కార్యక్రమం విజయవంతం చేయడానికి బ్రదర్ తొట్టంబేటి గిద్యోన్, శేఖర్, మరి కొంతమంది విశ్వాసులు పరిచర్య చేశారు.

వికృతమాలలో వైకుంఠ ఏకాదశికి ముమ్మర ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలం వికృతి మాల గ్రామంలో వెలిసిన శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర్ స్వామి ఆలయంలో ఈ నెల పదో తేదీన వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకల్లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోను న్నారు. అందు నిమిత్తం బుధవారం ఆలయ ధర్మకర్త డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు జరిగాయి. భక్తుల సౌకర్యం రోడ్లను శుభ్రం చేయించారు.. అలాగే ప్రత్యేక క్యూ లైన్లు దర్శన ఏర్పాట్లు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయించడం జరిగింది. క్యూలైన్లో భక్తులకు త్రాగునీరు, ప్రసాదాలు అందించడానికి సంబంధించిన కౌంటర్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై వక్ఫ్ బోర్డు అధికారితో సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు అందచేసే ప్రభుత్వ పథకాలపై వక్ఫ్ బోర్డు అధికారి గౌస్ మొహిద్దీన్‌తో బుధవారం తిరుపతి కలెక్టరేట్‌లో శ్రీకాళహస్తి ముస్లిం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ పలు అంశాలపై చర్చించారు. ఇమాములు, మౌజన్ లకు వచ్చే జీతభత్యాలు గురించి ఆయన ఆరా తీశారు. మసీదుల ఆదాయాన్నిబట్టి ప్రభుత్వం ఈ జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మసీదుల మెయింటినెన్స్ కొరకు ప్రభుత్వం నుంచి నెలకు రూ.5వేలు వంతున ప్రభుత్వం అందించే విధంగా చూడాలని ఆయన కోరారు. వక్ఫ్ బోర్డ్ అధికారి గౌస్ మొహిద్దీన్ ఈ సమస్య ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తామన్నారు. ఈ సమావేశంలో. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహబూబ్ బాషా. శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ షఫీ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం కందూరు గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారిణి శివరత్నమ్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో తరగతివిద్యార్థులహాజరు పట్టిక పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పదవతరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనం తయారు చేయునపుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనాలు వడ్డించాలని సూచించారు.

కూటమి ప్రగతి ప్రదాతలకు ప్రణామాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గడచిన ఐదు సంవత్సరాలు విధ్వంసానికి చిరునామాగా మారిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వికాసం వైపు పరిగెత్తిస్తున్న ఎన్డీయే కూటమి ప్రగతి ప్రదాతలకు ప్రణామాలు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ఇప్పటి వరకు జరగని విధంగా సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లను మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా ఈరోజు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక పూసల వీధి కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో 1200 ఎకరాలలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ను సుమారు లక్షా ఎనభై ఐదు లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేసి, ఇక్కడి నుంచి నిత్యం 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను దేశ,విదేశాలకు ఎగుమతి చేయబోయే ప్రాజెక్టును ప్రధాని మోడీ ప్రారంభించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి ఇది ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు. ఆంధ్రుడి కల అయిన విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు సాకారమై, ప్రధాన కార్యాలయ భవనాలకు శంఖుస్థాపన చేస్తుండటం తెలుగువారికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర ప్రజానీకం ఆనందానికి అవధుల్లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, మణి, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, శేఖర్, శివ, రమేష్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, నూర్ మొహమ్మద్, సులేమాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పింఛన్లు తనిఖీ

విశాలాంధ్ర-సోమల: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నకిలీ పింఛన్లు గుర్తించి తొలగించాలని ఆదేశాలు. ఈ క్రమంలో మండలం లోని కందూరు, వల్లిగట్ల, నెల్లిమంద, గొల్లపల్లి, భారతం మిట్ట గ్రామాలలో బుధవారం మండల అభివృద్ధి అధికారి నారాయణ మరియు వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కార్యదర్శులు కలిసి రూ.15 వేలు ఎవరు పొందుతున్నారో వారిని సందర్శించి వివరాలు సేకరించారు. అనంతరం లబ్ధిదారులను అర్హులైన వారిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారని అధికారులు తెలిపారు.

శ్రీ భోగ నంజుండేశ్వర ఆలయంలో

ఎలాంటి అక్రమ కట్టడాలు జరగలేదు

ఆలయ ఈవో కె.కమలాకర్

విశాలాంధ్ర-పుంగనూరు: శ్రీ భోగ నంజుండేశ్వర ఆలయంలో ఆలయ ఈవో కే కమలాకర్ బుధవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని వాటిని కమిషనర్ అడ్డుకున్నారని పలు సోషల్ మీడియాలో రావడం జరిగిందన్నారు వీటిని అసత్య వార్తలుగా ఖండిస్తున్నామన్నారు. ఆలయం మొత్తం 115- 13 సర్వే నెంబర్లు 22 సెంట్లు విస్తీర్ణంలో ఉన్నాయని ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయ ప్రాంగణంలో ఎండోమెంట్ పరిధిలోనే ఉన్నాయని కానీ గతంలో ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి ఈ స్థలమును చూపించి 115-12 సర్వే నెంబర్ పెట్టి ఒక వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసి అమ్ముకోవడం జరిగింది కానీ ఈ విషయం తెలుసుకున్న మేము చట్టపరంగా మున్సిపల్ కమిషనర్ సమక్షంలో స్థలము కొనుక్కున్న వారి సమక్షంలో మున్సిపల్ సర్వేయర్ సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఇది పూర్తిగా ఆలయానికి సంబంధించిందని తెలియజేయడం జరిగింది అంతేగాక దీనికి సంబంధించిన అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయన్నారు అయినను కొంతమంది ప్రోత్సాహంతో ఆలయ స్థలంలో చట్టపరంగా నిర్మాణాలు చేస్తుంటే అడ్డుకోవడం జరిగిందన్నారు మేము స్థలానికి సంబంధించిన అన్ని రికార్డులను రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖ అధికారులకు ఇవ్వడం జరిగింది కానీ ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు ఇదేవిధంగా నిర్మాణానికి అడ్డు తగిలితే చట్టపరమైన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన వన్ అండ్ టు వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ ఏపీ భక్తవత్సలం ను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఉదయం 10 గంటలకు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చెన్నై హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన ఏపీ భక్తవత్సలం ను ఎమ్మెల్యే పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు మీ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి త్వరలో క్రియాశీలక తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆకాంక్షించారు ఆయనతో పాటు మాజీ నెట్ క్యాప్ ఛైర్మన్ ఆర్డి ఏకాంబరం మాజీ ఎంపీపీ పి.గోవిందస్వామి మాజీ సర్పంచ్ కెఎస్ రవి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎన్ భాస్కరన్ బోస్ నాయకులు డిసి శేఖర్‌పిపి మోహన్ఎంజీఆర్ కన్నప్పన్ మురుగేశం గోవింద శెట్టి ఏ.హరి సుబ్రహ్మణ్య శెట్టి ఇంకా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐదు దశాబ్దాల తరువాత మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు

- హల్చల్ చేసిన 1974-75 ఇంటర్ విద్యార్థులు

విశాలాంధ్ర-పుంగనూరు: ఎప్పుడో 50 ఏళ్ల క్రితం విడిపోయిన విద్యార్థులు మళ్ళీ బుధవారం నాడు ఒక చోట చేరారు. నువ్వు మీసాలతో విడిపోయిన విద్యార్థులు వయసు మళ్ళిన దశలో మరొకసారి కలుసుకొని సాగిన 50 ఏళ్ల జీవితకాలంలో తమ అనుభవాలను చెప్పుకుని సంబరపడిపోయారు మళ్ళీ తమ పాత మిత్రులను కలుసుకున్న ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. 1974-75వ సంవత్సరంలో పుంగనూరు బసవరాజ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్న వంద మందికి పైగా విద్యార్థులు ఒకచోట చేరాలని అనుకున్నారు అనుకున్నదే తడవుగా వారందరూ రెండు నెలలు శ్రమించి ఒకరి చిరునామా మరొకరు తెలుసుకొని చివరకు బుధవారం కలుసుకున్నారు. రాష్ట్రంలోని వివిధ విభాగాలలో రాజకీయ నాయకులుగా డాక్టర్లుగా హోటల్ యజమానులుగా పారిశ్రామికవేత్తలుగా స్థిరపడిపోయిన వీరంతా ఒకచోట కలుసుకుని 50 ఏళ్ల కాలంలో తమ సాధించిన విజయాలను స్థిరపడిన వైనాలను ఒకరు తెలుపుకున్నారు. ఆంధ్ర కర్ణాటక తెలంగాణతో పాటు పలు ప్రాంతాలలో స్థిరపడిన ఈఅపూర్వవిద్యార్థులంతా కలసి మెలసి భోంచేసి ఇక కలుస్తూనే ఉంటా మిత్రమా అనుకుంటూ సెలవు తీసుకున్నారు.

హామీల అమలులో చంద్రబాబు ప్రభుత్వం విఫలం

సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-చిల్లకూరు: సార్వత్రికఎన్నికల ముందు నిరుపేదలకు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు నివేశన స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయల రుణం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. బుధవారం చిల్లకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా ఇళ్ల స్థలాల సామూహిక అర్జీ సమర్పణ ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరారు. రైతాంగానికి సాగు భూములు ఇస్తామన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ మాదిరిగా పాలన చేస్తున్నారే తప్ప ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందాడని తీవ్రంగా విమర్శించారు. రైతు భరోసా ఇవ్వకపోవడం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం, తల్లికి వందనం వచ్చే ఏడాదికి ఇస్తామంటూ దాటవేత వైఖరి, టిడ్కో ఇళ్ల బాధితులకు ఇళ్లు కేటాయించకపోవడం లాంటి అనేక ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీ పనులు చేసుకుని ఇళ్లల్లో ఇద్దరు, ముగ్గురు బిడ్డలు ఉన్న వారికి పెళ్లిళ్లు అయితే వారి నివాసానికి తీవ్ర అంతరాయం కలుగుతున్నదన్నారు. అందుకోసం తప్పకుండా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని దళిత, గిరిజన, పేదలకు ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేసి ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తక్షణమే ఉపాధి హామీ కూలీలకు కూడా పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి వ్యవసాయం చేసుకుంటున్న భూమిని రెవెన్యూ అధికారులు పరిష్కారం చేయడంలో మరింత చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. కొంతమంది భూ కబ్జాదారులు ఆ భూమిని పేదల దగ్గర నుండి కొట్టేయాలని ప్రయత్నం చేస్తూ ఉన్నారని దీనితో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కారం చేయనిపక్షంలో పండుగల అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద టెంటు వేసి రిలే నిరాహార దీక్షకు పూనుకుంటామని ప్రకటించారు. ఈ ధర్నా అనంతరం చిల్లకూరు రెవెన్యూ తహసీల్దార్ శ్రీనివాసులకు ఇళ్ల స్థలాల లబ్ధిదారులు సామూహికంగా అర్జీలను సమర్పించారు. అలాగే నెలబల్లి-రెట్టపల్లి భూసమస్య, నాంచారంపేట దళితుల శ్మశాన వాటిక స్థలం సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన తహసీల్దార్ అర్జీలను పరిశీలించి బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో నాయకులు ధర్నాని విరమించారు. ఈ ధర్నాలో నెలబల్లి-రెట్టపల్లి, నాంచారంపేట మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, గూడూరు పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, చిల్లకూరు మండల సీపీఐ కార్యదర్శి గుండాల రమేష్, డీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, బీకేఎంయూ నియోజకవర్గ కార్యదర్శి ఎన్. శ్రీనివాసమూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లా వెంకటేశ్వర్లు (సీపీఎల్), చెన్నూరు రఘురామయ్య, కన్నా తులసి, సుబ్బమ్మ, కలిసేటి వెంకటయ్య, వద్దేపల్లి అంకయ్య, ఈతముక్కల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-ఏర్పేడు: 1982-83వ సంవత్సరం పూర్వ విద్యార్థులుగా ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని విశ్రాంత ఉపాధ్యాయులైన గంగిరెడ్డి హిందీ ఉపాధ్యాయులు, తులసీరామ్ డ్రాయింగ్ మాస్టారు, చంద్రశేఖర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ముందుగా ఘనంగా సత్కరించడం జరుగింది. ఇలాంటి కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులందరూ కలిసి మమ్మల్ని ఘనంగా సన్మానించడాన్ని హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంగిరెడ్డి ఎప్పుడో మేము అందించిన విద్యను అందించిన విద్యార్థులు మరిచిపోకుండా మమ్మల్ని జ్ఞాపకం చేసుకొని ఇలా సన్మానించటం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అటు తర్వాత మాట్లాడిన తులసీరాం మాట్లాడుతూ నేటి విద్యార్థులు నేర్చుకోవాల్సింది ఎంత ఉందని ఆ రోజుల్లో మేము కొట్టినా తిట్టినా మమ్మల్ని గొప్పగా సన్మానించడం మాకు ఎంతో గొప్పగా ఉందని అన్నారు. చివరిగా మాట్లాడిన చంద్రశేఖర్ ఆ రోజుల్లో విద్యార్థులపై మేము రకరకాల దండనలు విధించే వారమని అయినా మమ్మల్ని సన్మానించటం చూస్తుంటే అప్పట్లో మేము చేసిన దండన ఎంత మాత్రము వృధా కాలేదని వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అదే కళాశాల ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు, ప్రజా కళావేదిక సంయుక్తంగా కలిసి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రజా కళావేదిక వ్యవస్థాపకులు అరవ జయపాల్, మరో మిత్రులు కృష్ణమాచార్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా గొప్పగా ఉంది అన్నారు. చివరిగా మాట్లాడిన అరవ జయపాల్ దాతల సహాయంతో చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్టీఆర్‌కు సోమిరెడ్డి నివాళి

విశాలాంధ్ర-చిల్లకూరు: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం రామారెడ్డిపాళెం గ్రామానికి వచ్చి సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమర్థుడైన ఎన్టీఆర్ తుది వరకు తెలుగుదేశం పార్టీకి సేవలందించారని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ తాను అండగా ఉంటామని తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలన్నారు.

కిశోరి వికాసంపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: కిశోరి వికాసంపై చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తిరుపతి రూరల్ మండలం గ్రామ వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా సంరక్షణ కార్యదర్శులకు, ఏఎన్ఎం, నోడల్ టీచర్ లకు లెక్చరర్, వెలుగు సిబ్బందికి,అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కిశోరీ వికాసం శిక్షణ కార్యక్రమం ఉద్దేశం, లక్ష్యాలు, బాలల హక్కులు, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 నిబంధనలు, కౌమార దశ, రక్తహీనత, ఋతుక్రమ పరిశుభ్రత, బాలల అక్రమ రవాణా స్వయం సహాయక బృందాలు, పంచాయతీరాజ్ పాత్ర కిశోర బాల లను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ వేముల యశోద ఐసీడీఎస్ సీడీపీవో ప్రదీప, ఏసిడిపిఓ జ్యోతి, ఎంపీడీవో రామచంద్ర, ఎంఈఓ శంకరయ్య, ఏపీఎం నాగేశ్వరావు మెడికల్ ఆఫీసర్ సుకన్య నోడల్ టీచర్ జూనియర్ కాలేజ్ లెక్చరర్, ఎన్జీవో, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ తులసి అనిత వాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కోట: కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల కరస్పాం డెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ అధ్యక్షులు డాక్టర్ హరినాద్ రెడ్డి, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ రవీంద్ర రెడ్డి కేక్ కోసి అందరికి పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్.బి.కే.ఆర్ విద్యా సంస్థల అభివృద్ధి కోసం, నిరంతరం కృషి చేస్తూ విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. వారికి దేవుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అన్నివిభాగాల అధిపతులు, అధ్యాపకులు మాధవయ్య, మల్లికార్జున్ రెడ్డి, ఆలీ, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డిని కలిసిన దబ్బల శ్రీమంత్ రెడ్డి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: విజయవాడలో జరిగిన ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సూళ్లూరుపేట మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, తడ మండల వైసీపీ నాయకులు తడ ఎంపీపీ కొలివి రఘు, గుండవరం సురేష్ రెడ్డి, బాబు రెడ్డి, చిల్లకూరు వైసిపి నాయకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు కలిశారు.

జిల్లాలో ఏనుగుల నుండి రక్షణ కల్పించండి

సియం చంద్రబాబును కలిసి విన్నవించిన

జిల్లా రైతు సంఘం నేతలు

విశాలాంధ్ర-పలమనేరు: జిల్లాలో ఏనుగుల దాడుల నుండి రైతులతోపాటు పంటలకు పూర్తి రక్షణ కల్పించాలని ఏఐకెఎస్ జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉమాపతినాయుడు, వెంకట్రామరెడ్డిలు కుప్పం పర్యటనలో వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో సుమారు 3 లక్షలపైన రైతు కుటుంబాలు పూర్తిగా వ్యవసాయాన్ని నమ్ముకుని కాయకష్టంతో శ్రమజీవులై జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని సంవత్సరాలుగా ఏనుగులు కర్నాటక రాష్ట్రం నుంచి గుంపులవారీగా వచ్చి చిత్తూరు జిల్లాలోని అడవి ప్రాంతాలైన కుప్పం రామకుప్పం పలమనేరు బంగారుపాళ్యం పులిచెర్ల తదితర ప్రాంతాల్లో ఏనుగులు ఎక్కువగా సంచారం చేస్తూ ఇప్పటికి వీటి సంఖ్య పెరిగి సుమారు 120 ఏనుగులు ఉన్నాయి. అందులో కొన్ని ఏనుగులు అనేక కారణాలతో మరణించగా ఇంకనూ వంద ఏనుగులపైన ఉన్నాయి. ఇవన్నీ ప్రాంతాలవారిగా విడివిడిగా విడిపోయి అడవి ప్రాంతంలో ఉంటూ సమీప పంట పొలాలపై రాత్రి పగలు తేడా లేకుండా ప్రతినిత్యం పంటపొలాలను ధ్వంసం చేయడమే కాకుండా పొలాల వద్ద నివాసముంటున్న ఇళ్లను. పశువుల షెడ్లను. పట్టుపురుగుల షెడ్లను. ధ్వంసం చేయడమే కాకుండా గ్రామాలపై చొరబడి మూగజీవాలైన పాడి పశువులను. గేదెలను. గొర్రెలను. మేకలను. సైతం లెక్కచేయక అతి క్రూరాతి క్రూరంగా చంపేస్తున్నాయి. వీటిని తరిమెందుకు ప్రయత్నిస్తున్న అటవీశాఖ అధికారులతో పాటు రైతులపై కూడా అతి క్రూరంగా వారిపై తిరగబడి దాడిచేసి ఇప్పటికే ఎంతోమందిని పొట్టన పెట్టుకుంటున్నాయి. మరికొందరు బలమైన గాయాలతో ఇప్పటికీ కోలుకోలేని స్థితిలో మంచానికే పరిమితమై కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటి సంఘటనలు పలమనేరు. కుప్పం. రామకుప్పం .పులిచెర్ల. తదితర ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతూనే ఉన్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు తమ పొలాల వద్ద ప్రతినిత్యం రాత్రిళ్ళు కంటిమీద కునుకు లేకుండా వారి ప్రాణాలను సైతం లెక్క చేయక నిద్రలు మేల్కొని రైతులు నిద్రలేని రాత్రులు గడుపుతూ పొలాల వద్ద అగ్గి మంటలు వెలిగిస్తూ పటాసులు పేలు స్తున్నా కూడా ఏదో ఒక వైపున వచ్చి పంటలను ధ్వంసం చేస్తూనే ఉన్నాయి .వీటి భయాలకు రైతులు పొలాల వద్దకు వెళ్ళలేక భయభ్రాంతులకు గురవుతున్నారు .రైతులకు వ్యవసాయమే వారి కుటుంబ జీవనాధారం ఇలాంటి సందర్భంలో పంట పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసుకున్న పంటలకు పగటిపూట వేలకులది కోతుల బెడద రాత్రిపూట ప్రతినిత్యం గుంపుల వారీగా ఏనుగులతోపాటు అడవి పందుల బెడదలతో రైతులు వేసుకున్న పంటలు పూర్తిగా చేతికందక ఏళ్ళతరబడి నష్టపోతూనేవున్నారు. రైతులు పంటలపై తీసిన ప్రైవేటీ. బ్యాంకు అప్పులను కట్టలేక అప్పులపాలై అలమటిస్తున్నారు. మరికొందరు తీసిన అప్పులను కట్టలేక మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకవైపు ఏనుగులు. మరోవైపు అడవి పందులు కోతుల బెడదలకు తట్టుకోలేక కొన్ని ప్రాంతాల్లో పంటలు వేయక వ్యవసాయాన్ని వదులుకుని బీడుముబులుగా వదిలేస్తున్నారు ప్రస్తుత పంట పెట్టుబడులు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఏనుగుల వలన జరిగే పంట నష్టాలకు ప్రభుత్వ ఇస్తున్న నష్టపరిహారం ఎక్కడికి సరిపోవదు. 100 శాతం పంట నష్టానికి ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం 10 శాతం కూడా లేదు. అది కూడా పంటలకు మాత్రమే ఇండ్లు పశువుల షెడ్లు వ్యవసాయ బోరు మోటార్లు పైపులు. ఇతర మరికొన్ని వాటిని నష్టపరిస్తే ఏమి ఇవ్వమని అటవీశాఖ వారు అంటున్నారు. ఏనుగులతో పాటుగా అడవి పందులకు కూడా సమానంగా నష్టపరిహారం ఇప్పించి .అడవి సమీప ప్రాంతాల్లోని రైతులు పంట పొలాలను కాపాడుకు నేందుకు అటవీశాఖ అధికారుల ఆమోద మేరకు. ఇద్దరూ లేక ముగ్గురు రైతులు కలిసి వారి వ్యవసాయ పొలాలకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు 100 శాతం పూర్తి సబ్సిడీలతో రైతులకు ప్రభుత్వం వెంటనే ఇలాంటి రైతులకు వెసులుబాటు తప్పక కల్పించాలి. మన రాష్ట్రంలోని రైతులకు కూడా అదే తరహాలో నష్టపరిహారం ఇప్పించి కొత్త జీవోలను వెంటనే అమలుపరిచి ఏనుగుల శాశ్వత స్థావరాల కొరకు మూడు రాష్ట్రాల సరిహద్దుల మధ్య ఎలిఫెంట్ క్యారిడార్ నిర్మాణం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి నిధులను కేటాయించి వాటి శాశ్వత నివారణ చర్యల కొరకు ప్రభుత్వం నిర్దిష్టమైన వార్షిక ప్రణాళికను రూపొందిం చేందుకు రైతులతో పాటు ప్రజాప్రతిని ధులతో చేర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదంతో రైతులను సహకార భాగస్వాములను చేసి. ఏనుగుల బారినుండి రైతులకు పంటలకు రక్షణ కల్పించి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

కాంతులీనుతున్న తుమ్మలగుంట..!

- దేదీప్యమానంగా విరాజిల్లుతున్న కల్యాణ వెంకన్న క్షేత్రం
- దశావతారాలతో కనువిందు చేస్తున్న శ్రీవారి ప్రతిమలు
- గ్రామ శివార్లలో ప్రత్యేక ఆకర్షణగా స్వాగత తోరణాలు
- వైకుంఠ ఏకాదశికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: "వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి సమీపంలోని తుమ్మల గుంట గ్రామం విద్యుత్తు దీపాల వెలుగులతో కాంతులీనుతోంది. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దేదీప్యమానంగా విరాజిల్లుతోంది. ఆలయంతో పాటు గ్రామంలోని ప్రధాన వీధులన్నీ రంగు రంగుల విద్యుత్తు దీపాల వెలుగులతో విరాజిల్లుతు కనువిందు చేస్తున్నాయి. గ్రామ శివార్లలోని ప్రధాన రహదారులపై శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దశావతారాల విద్యుత్తు కటౌట్లు భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. తుమ్మలగుంట గ్రామ శివార్లతో పాటు చంద్రగిరి, కాలూరు, చెర్లోపల్లి, తిరుచానూరు, వేదాంతపురం సర్కిల్, మల్లవరం సర్కిల్, ఉప్పరపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ స్వాగత తోరణాలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. "వైకుంఠ ఏకాదశి రోజున తిరుమల శ్రీవారి దర్శనంకు వెళ్లలేని భక్తులు తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించి మొక్కులు తీర్చుకునేందుకు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు.

భక్తులందరికీ తగిన విధంగా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రధాన ఆలయంతో పాటు ఆలయానికి రెండు వైపులా బ్యారికేడ్ల నిర్మాణంతో పాటు భద్రతా పరమైన చర్యలు తీసుకున్నారు. ఆలయం లోపలికి వెళ్లడం, దర్శనానంతరం బయటకు వచ్చే మార్గాల్లో భక్తుల మధ్యన తోపులాట జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే వీఐపీలు, వీవీఐపీలు వచ్చినపుడు కూడా సామాన్య భక్తులకు దర్శనం ఆగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ మొత్తం ఏర్పాట్లపై ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. నేడు పరిమళ భరిత పుష్పాలతో అలంకరణ..శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి గర్భాలయం చుట్టూ ఏర్పాటైన వైకుంఠ ద్వారాన్ని సుగంధాలు వెదజల్లే పరిమళ భరిత పుష్పాలు, రకరకాల పత్రాలతో గురువారం రాత్రికి ప్రత్యేకంగా అలంకరిస్తారు. స్వామి వారి మూల మూర్తితో పాటు పరివార దేవతా విగ్రహాలకు దేశ, విదేశాల నుంచి తెచ్చిన పువ్వులను వినియోగిస్తున్నారు. ప్రధాన ఆలయంతో పాటు అమ్మవారి ఆలయానికి, గణపతి, ఆంజినేయ స్వామి ఆలయాలను కూడా పువ్వులతో ఎంతో అందంగా అలంకరించనున్నారు. ఆలయం ముందున్న ధ్వజస్తంభాన్ని అందమైన పువ్వులతో చూడ ముచ్చటగా అలంకరించడంతో భక్తులకు కనువిందు చేయనుంది.

'జన నాయకుడు' కార్యక్రమం

సత్ఫలితాలనిస్తుంది

- ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా నిలుస్తుంది
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత ఆశయంతో కుప్పంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'జన నాయకుడు' కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలకు ఉపయోగకారిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా నిలుస్తుందని తెలియజేశారు. కుప్పాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ముఖ్య లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన నాయకుడనే మరో ప్రయోగాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు అనునిత్యం ప్రజా శ్రేయస్సే తన ప్రథమ కర్తవ్యంగా భావించి సేవకుడిగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో కుప్పాన్ని ప్రయోగాలకు కేంద్ర బిందువుగా మార్చి పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే ముఖ్యమంత్రి టెక్నాలజీ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ఆచరణలో చేసి చూపి, ఎందరికో ఆదర్శంగా నిలిచిన గొప్ప పాలనా ధ్యక్షుడని కొనియాడారు. చంద్రబాబు చూపిన బాటలో నడిచిన యువత ఉన్నత శిఖరాలను అధిరోహించి,తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకున్నారని తెలియజేశారు. జన నాయకుడు కార్యక్రమం కూడా రాష్టానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నడంలో అతిశయోక్తి లేదని తెలిపారు.

దిగ్విజయంగా ముగిసిన

వ్యక్తిత్వ వికాస సదస్సు

- యువత భవిష్యత్తు సమాజ శ్రేయస్సుకు దిక్సూచికావాలి
- యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : విలువలతో కూడిన విజ్ఞానంతో పాటు క్రమశిక్షణతో సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత లక్ష్యాలు సాధనతో యువత సమాజ శ్రేయస్సుకు దిక్సూచికలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ యువతకు పిలుపు నిచ్చారు. డాలర్స్ గ్రూప్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా ఇంపాక్ట్ అధ్వర్యంలో గత రెండు రోజుల పాటు మహతి కళాక్షేత్రంలో చేపట్టిన ఉచిత వ్యక్తిత్వ వికాస సదస్సు బుధవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ యువతనుద్దేశించి ప్రసంగించారు. సాధించాలనే సంకల్పం ఉంటే అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం సులభతరమన్నారు. విద్యా విజ్ఞానంతో పాటు సామర్థ్యం, నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే యువత ఉజ్వల భవిత సుసాధ్యమన్నారు. విద్యావంతులైన యువతలో నైపుణ్యాలను మెరుగు పరిచి వారి ఉన్నతికి తోడ్పడాలనే లక్ష్యంగా డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్ దివాకర్రెడ్డి మేధస్సు కలిగిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుల ద్వారా శిక్షణ కల్పించడం స్ఫూర్తిదాయకమన్నారు.